
GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : గురువారం- డిసెంబర్ 07-2023 పేజీలు : 4


తెలంగాణ ప్రభుత్వం

తేది: 07-12-2023 (గురువారం) మధ్యాహ్నం 1 గం॥ 04 ని॥లకు

ఎల్.బి. స్టేడియం, హైదరాబాద్‌లో

ముఖ్యమంత్రిగా

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు

మరియు

మంత్రివర్యుల

పదవీ ప్రమాణ స్వీకారోత్సవమునకు మిమ్ములను ఆహ్వానించుచున్నది

గమనిక: 1. దయచేసి తమతో ఈ ఆహ్వాన పత్రికను తీసుకురండి మరియు కార్యక్రమానికి మధ్యాహ్నం 12 గం॥ 30 ని॥ల కల్లా ఆసీనులు కాగలరు.
2. ఈ ఆహ్వాన పత్రికను ఇతరులకు బదిలీ చేయరాదు.

ప్రవేశము ఒకరికి మాత్రమే

# నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

## -ఏర్పట్లపై సిఎస్ సమీక్ష సమావేశం



**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్:** లోని ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న నూతన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధి కారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై నేడు అధికారులతో సిఎస్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణస్వీకార కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని సిఎస్ కోరారు ప్రమాణ స్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు ట్రాఫిక్ పార్కింగ్ భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖ ను ఆదే శించారు. అగ్నిమాపక యంత్రాలు అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలి వేదికను శుభ్రపరచడం త్రాగు నీరు ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ అధికారులకు ఆదేశించారు. సీ ఎస్ నిర్వహించిన సమావేశంలో డిజిపి రవిగుప్తా, హైదరాబాద్ సిపి సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు. ఎస్ఎం రిజ్వీ, శైలజా రామయ్యర్ గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జిఎడి సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ ఆర్అండ్‌బి శ్రీనివాస్ రాజు కమిషనర్ ఐఅండ్‌పిఆర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.





## నా ప్రమాణ స్వీకారానికి రండి

### - సోనియా, ప్రియాంకా, రాహుల్ లకు రేవంత్ ఆహ్వానం

టీ మీడియా, డిసెంబర్ 6, న్యూ ఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఈరోజు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఎల్ బి స్టేడియంలో మధ్యాహ్నం 1.04 గంటలకుకి పదవీ బాధ్య తలు స్వీకరించనున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం ఢిల్లీలో ఉన్న రేవంత్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంకా గాంధీలను కలిశారు. తన ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని వారిని ఆహ్వానించారు . అంతకు ముందు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ లతో కూడా రేవంత్ సమావేశమ య్యారు. వారిని కూడ కలసి కృతజ్ఞతలు తెలిపారు ప్రమాణ స్వీకా రానికి రావాల్సిందిగా వారిని కోరారు.

## రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం నిర్మిస్తాం

### - కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ :** తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గురువారం రేవంత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సోనియా, రాహుల్, ప్రియాంకలను రేవంత్ ఆహ్వానించారు. అనంతరం రాహుల్ గాంధీ ఎక్స్(ట్విటర్)లో ఆ ఫొటోలను షేర్ చేశారు.. "తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు. ఆయన నాయకత్వంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తాం" అని రాహుల్ పేర్కొన్నారు.



## అధైర్యపడొద్దు.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - సిఎం జగన్

**టీ మీడియా, డిసెంబర్ 6, తాడేపల్లి :** ఎపిలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా తుపాను ఎఫెక్ట్, పునరావాస చర్యలు, నష్టం అంచనాలు, తదితర అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ %ౌ% ప్రస్తుతం తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారిందని, తుపాను వల్ల భారీ వర్షాలు పడ్డాయని అన్నారు. అధికారులంతా వారివారి ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై దఅష్టిపెట్టాలన్నారు. బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని చెప్పారు. రుణ సాయం ఎక్కువైనా ఫర్వాలేదు, వారికి మంచి సహాయం అందాలని అన్నారు. దెబ్బతిన్న ఇళ్ల విషయంలో కానీ, క్యాంపుల నుంచి ప్రజలు తిరిగి వెళుతున్న సందర్భంలో కానీ, వారికి ఇవ్వాల్సిన సహాయం వారికి ఇవ్వాలని అన్నారు. రేషన్ పంపిణీలో కూడా ఎలాంటి లోపం ఉండకూడదని చెప్పారు. పంట పొలాల్లో ఉన్న వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టిపెట్టాలన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. వారు అధైర్యపడాల్సిన పనిలేదని సిఎం అన్నారు. పంటల రక్షణ, తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్నిరకాలుగా తోడుగా ప్రభుత్వం ఉంటుందన్నారు. సబ్సిడీపై విత్తనాల సరఫరాకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆదేశించారు. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రవాణా పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలన్నారు. చెట్టుకూలి చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. ఆ కుటుంబానికి రూ. 30 లక్షల సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు. ఈ సమీక్షలో క్యాంపు కార్యాలయం నుంచి హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, రెవెన్యూ, విపత్తు నిర్వహణశాఖ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టీ కఅష్ణబాబు, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ జి వీరపాండియన్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ బి మహమ్మద్ దీవాన్, విపత్తు నిర్వహణశాఖ డైరెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఓటమి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్

### -మళ్లీ పుంజుకుంటాం :కెటిఆర్




**టీ మీడియా, డిసెంబర్ 6,సిరిసిల్ల:** ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే, ఇది స్వల్ప కాలం మాత్రమే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేటీఆర్ నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలల్లో అనుకోని ఫలితాలు రావడం సహజమని.. నిరాశ పడాల్సిన అవసరం లేదని అన్నారు. బీఆర్ఎస్, పోరాటాల నుంచి వచ్చిన పార్టీ.. పోరాటాలు తమకేం కొత్తకాదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన ప్రజల గొంతుకై మాట్లాడుతామన్నారు. కెసిఆర్ ఓటమిని ప్రజలు నమ్మడం లేదు..అయ్యో.. కేసీఆర్ ప్రభుత్వం పోయిందా?.. అంటూ కాంగ్రెస్ కు ఓటు వేసిన వారు కూడా మెసేజ్ లు పెడుతూ బాధపడుతున్నారని ఆయన చెప్పారు. ప్రజలు మనకు కూడా రెండు సార్లు అవకాశం ఇచ్చారని.. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రలో కూడా రానిస్తామని అన్నారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్ అని.. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు వదులుకోరని చెప్పారు.

## విద్యార్థి దశలోనే....

# రాజకీయ ప్రస్థానం

## ముఖ్యమంత్రి దాకా రేవంత్ వెనుక ముగ్గురు..!



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ బ్యూరో:** బటర్‌ఫ్లై ఎఫెక్ట్'.. ఒక పెద్ద వ్యవస్థలో ఒక ప్రాంతంలో జరిగే చిన్న మార్పు పెద్ద ప్రభావాన్ని చూపినప్పుడు ఈ పదాన్ని ప్రయోగిస్తుంటారు. అంటే ఒక చిన్న సీతాకోకచిలుక ఒక చోట రెక్కలు ఊపడం వల్ల కలిగే గాలి కదలిక మరెక్కడో టోర్నడో వంటి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని దీనర్థం. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు సుకుమార్ 'నాన్నకు ప్రేమతో' సినిమాలో దీని గురించి వివరించారు. ఇదంతా ఇప్పుడు ఎందుకు అంటే.. అఖిల భారత విద్యార్థి పరిషత్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని విద్యార్థి దశలోనే మొదలుపెట్టి జెడ్పీటీసీ ద్వారా ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టి నేడు ముఖ్యమంత్రి స్థాయికి చేరిన రేవంత్ రెడ్డి రాజకీయ జీవితంలో కూడా ఇలాంటి 'బటర్‌ఫ్లై ఎఫెక్ట్'లు ఉన్నాయి. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆయనకు ఓ ముగ్గురు వ్యక్తులు చేసిన చిరు ప్రయత్నాలు పెను ప్రభావాన్ని చూపాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటక.. ఈ మూడు రాష్ట్రాలకు చెందిన ఆ ముగ్గురు నేతలు మాణిక్కం టాగోర్, కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్. ఈ ముగ్గురికీ%ౌ% రేవంత్ రెడ్డికి.. బటర్ ఫ్లై ఎఫెక్ట్‌కి సంబంధం ఏంటో చూద్దాం..

### పీసీసీ అధ్యక్ష పీఠం వెనుక మాణిక్కం టాగోర్

తమిళనాడుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం టాగోర్‌కు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన తర్వాతనే రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేతులు మారాయి. కొత్త పీసీసీ అధ్యక్షుణ్ణి ఎంపిక చేసే క్రమంలో మాణిక్కం టాగోర్ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్ నేతల ఒత్తిళ్లకు తలొగ్గలేదు. అన్ని జిల్లాల ముఖ్యనేతలతో ఆయన విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడే క్రేజ్ కల్గిన నేతగా ఉన్న రేవంత్ రెడ్డి పీసీసీ పదవి కోసం రేసులో ఉన్నారన్న విషయం తెలిసిన తర్వాత సీనియర్లలో అసంతృప్తి, అసమ్మతి సెగలు రగిలాయి, కానీ కార్యకర్తల్లో మాత్రం జోష్ పెరిగింది. ఇది స్వయానా గమనించిన మాణిక్కం టాగోర్.. పార్టీ ప్రయోజనాలే పరమావధిగా ఏ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రేవంత్ పేరును అధిష్టానానికి సిఫార్సు చేశారు. ఒక దశలో టాగోర్‌పై సీనియర్ నేతలు తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి దగ్గర డబ్బులు తీసుకుని ఆయనకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ దుర్భాషలాడారు. అయినా సరే.. టాగోర్ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఫలితంగా పీసీసీ సారథ్య బాధ్యతలు రేవంత్ రెడ్డికి దక్కాయి.

### కేరళకు చెందిన కేసీ వేణుగోపాల్ పాత్ర

కేరళకు చెందిన కేసీ వేణుగోపాల్ ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. రేవంత్ రెడ్డికి పీసీసీ పగ్గాలు అప్పగించడంలో మాణిక్కం టాగోర్ పాత్ర ఎంత ఉందో.. ఆ తర్వాత అధిష్టానం నుంచి మద్దతు ఇవ్వడంలో కేసీ వేణుగోపాల్ పాత్ర కూడా అంతే ఉంది. రేవంత్ సారథ్యంలో దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు నియోజకవర్గాల ఉప ఎన్నికలు జరిగాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. అన్నింటిలోనూ కాంగ్రెస్ విఫలమైంది. దీన్ని సాకుగా చూపిస్తూ సీనియర్ నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. రేవంత్‌ను తొలగించాలని డిమాండ్ చేసిన నేతలు సైతం లేకపోలేదు. కానీ అధిష్టానం వేటినీ పట్టించుకోకుండా.. రేవంత్‌పై ఉంచిన నమ్మకాన్ని కొనసాగించింది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర, ఆ తర్వాత జరిగిన సభలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన తీరు.. చివరగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేలా చేసి అధిష్టానం పెద్దలను రేవంత్ ఆకట్టుకున్నారు. వీటన్నింటి వెనుక కేసీ వేణుగోపాల్ సహకారం రేవంత్‌కు ఇతోధికంగా లభించింది. చివరగా ఆయన నోటి నుంచే తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా రేవంత్ అంటూ ప్రకటించారు.

### కర్ణాటకకు చెందిన డీకే శివకుమార్ తోడ్పాటు

కర్ణాటక పీసీసీ అధ్యక్షుడిగా ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చిన డీకే శివకుమార్, పొరుగు రాష్ట్రం తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో మొదటి నుంచి సన్నిహితంగా ఉన్నారు. ఒకరికొకరు పరస్పరం సహకరించుకుంటూ వచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అవసరమైన ఆర్థిక వనరులను కూడా డీకే శివకుమార్ ఏర్పాటు చేసినట్టు కథనాలున్నాయి. కర్ణాటక నుంచి తెలంగాణకు తరలిస్తున్న డబ్బులను అధికారులు పట్టుకున్నప్పుడు అవి కాంగ్రెస్ నేతల కోసం పంపినవేనంటూ వార్తలొచ్చాయి. వీటి సంగతెలా ఉన్నా.. ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో గెలుపొందిన కాంగ్రెస్ నేతలను సంప్రదించి, సీఎల్పీ నేతను ఎంపిక చేసేక్రమంలో ఏఐసీసీ డీకే శివకుమార్‌కు కీలక బాధ్యత అప్పగించింది. ఏఐసీసీ పంపించిన పరిశీలకుల్లో డీకే శివకుమార్ ముఖ్య పాత్ర పోషించారు. ఎమ్మెల్యేల మనోగతం తెలుసుకున్నారు. సీనియర్ల అభ్యంతరాలను కూడా విన్నారు. అన్నీ కలిపి నివేదికను తయారు చేశారు. ఆ నివేదికను అధిష్టానం పెద్దలకు సమర్పించారు. దాన్ని ఆధారంగా చేసుకున్న అధిష్టానం రేవంత్ రెడ్డినే సీఎల్పీ నేతగా ప్రకటించింది. తద్వారా ఆయన్ను తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా చేసింది. ఇలా తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సోపానాలు అధిరోహించడంలో తమిళనాడు (మాణిక్కం టాగోర్), కేరళ (కేసీ వేణుగోపాల్), కర్ణాటక (డీకే శివకుమార్) తలా కొంత పాత్ర పోషించారు. ఈ మూడు రాష్ట్రాలు దక్షిణాదివే కావడం గమనార్హం.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**టీ మీడియా, డిసెంబర్ 6, ముత్తారం :** పెదపల్లి జిల్లా ముత్తారం మండల అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో అంబేద్కర్ 61వ వర్ధంతి అంబెధక్కర్ మహిళ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 61 వ వర్ధంతి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమం అనుము రామ స్వామి, మల్యాల బాలు, పరానంది శ్రీనివాస్, నవీన్, కేతిరి మహేష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్ బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు


- ఎస్సీ రిజర్వేషన్ కు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది
- 2014లోనే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపాం
- లోక్ సభ లో ఎంపీ నామ నాగేశ్వరరావు

**టీ మీడియా, డిసెంబరు 6, న్యూఢిల్లీ :** జమ్మూకాశ్మీర్ రిజర్వేషన్ ( అమె%శీ%డ్మెంట్ ) బిల్లు తో పాటు జమ్మూ కాశ్మీర్ రీఆర్గనేషన్ ( అమె%శీ%డ్మెంట్) బిల్లులకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రెండు బిల్లులపై బుధవారం లోక్ సభలో జరిగిన చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు సంబంధించి దేశంలో జన గణన కార్యక్రమాన్ని సత్వరమే చేపట్టాలని నామ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ కు సంబంధించి తెలంగాణా ప్రభుత్వం 2014, నవంబర్ 29నే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు గుర్తు చేశారు. అప్పటి నుంచి ఈ బిల్లు కేంద్రం వద్దనే పెండింగ్ లో ఉందని నామ పేర్కొన్నారు.

### తెలంగాణా అసెంబ్లీ సీట్ల సంగతి తేల్చండి :

జమ్మూ కాశ్మీర్ బిల్లులను ఆమోదించడం సమర్థనీయమే కానీ ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణా కు సంబంధించి కేంద్రం వద్ద అనేక అంశాలు పెండింగ్ లో ఉన్నాయని నామ తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 153కు పెంచాల్సి ఉండగా, ఇంతవరకు పెంచలేదని , ఈ అంశాన్ని త్వరితగతిన తేల్చాలని అన్నారు. అలాగే ఏపీకి సంబంధించి 175 అసెంబ్లీ స్థానాలను 225కి పెంచుతామని అన్నారని నామ పేర్కొన్నారు..

### ఎస్టీలుగా వడ్డెరలు :




రిజర్వేషన్లు గురించి ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణా లో బీసీలుగా ఉన్న వడ్డెర కులస్తులను ఎస్టీలుగా పరిగణిస్తూ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని నామ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. వీరు కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలుగా కొనసాగుతున్న అంశాన్ని నామ గుర్తు చేశారు. వారి సామాజిక ఆర్థిక అంశాలు, పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, వారిని ఎస్టీ జాబితాలో చేరుస్తూ నిర్ణయం తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

# ప్రకాశం బ్యారేజ్ నాలుగు గేట్లు ఎత్తివేసిన అధికారులు

**టీ మీడియా, డిసెంబర్ 6,విజయవాడ:**తుఫాన్ ప్రభావంతో ఆంధ్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది.ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటికి తోడు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగులు, వంకలు, పొంగిపొర్లుతున్నాయి. దీంతో కృష్ణ నది పై విజయవాడ వద్ద ఉన్న ప్రకాశం బ్యారేజీ కి వరద తాకిడి భారీగా పెరిగింది.బ్యారేజీ నిల్వ సామర్థ్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు ఉండడంతో అధికారులు గేట్లను ఎత్తి మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు.బుధవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ప్రస్తుతం బ్యారేజీ వద్ద నాలుగు గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 6667 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లో2908 క్యూసెక్కులుగా ఉండగా అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులు గా ఉంది.ఇటీవల జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కుడి అలమ కాలువులకు సాగునీటి విడుదలను అధికారులు నిల నిలుపుదల చేశారు. బిరబిరా పారుతున్న కృష్ణమ్మ సాగరే ఒడిలో కలిసేందుకు పరుగులు తీస్తోంది.మ్యారేజి నుండి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో నదీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు





## ఎంపీ పదవికి రాజీనామా చేసిన రేవంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి గెలుపొందిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. గురువారం ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో మంగళవారం సాయంత్రమే దేశ రాజధానికి వెళ్లారు. పార్టీ హైకమాండ్ నేతలతో భేటీ తర్వాత బుధవారం కూడా అక్కడే ఉన్నారు. తన ప్రమాణ స్వీకారానికి రావాలంటూ సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలతో సహా పలువురు హైకమాండ్ పెద్దలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.



## చంద్రబాబును కలిసిన పవన్ కల్యాణ్..

**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ :** టీడీపీ అధినేత చంద్రబాబును జనసేనాని పవన్ కల్యాణ్ కలిశారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి పవన్ వెళ్లారు. పలు అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి. ముఖ్యంగా ఉమ్మడి మేనిఫెస్టోపై వీరు చర్చించినట్టు సమాచారం. ఇప్పటికే రెండు పార్టీల మధ్య సమన్వయ కమిటీలు, ఉమ్మడి మేనిఫెస్టో కమిటీలను ఏర్పాటు చేశారు. సీట్ల పంపకాలు, ఏయే స్థానాల్లో పోటీ చేయాలనే అంశంపై కూడా స్వల్ప చర్చ జరిగినట్టు సమాచారం. మరోవైపు టీడీపీ యువనేత నారా లోకేశ్ కూడా ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్నారు. అయితే ఈ సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారా? లేదా? అనే విషయంలో క్లారిటీ రాలేదు.



## కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది.. బీజేపీ వస్తుంది

### - ఎమ్మెల్యే రాజాసింగ్

**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్ :** ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో డా.బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో డా.బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడారు. 8 మంది ఎమ్మెల్యేలను గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం మా పార్టీ కార్యాలయంలో నిర్వహించామని..దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదని ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తా అన్న కేసీఆర్ నే తెలంగాణ ప్రజలు మార్చేశారని మండిపడ్డారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిందని%ౕ%తెలంగాణలో కాంగ్రెస్ ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని నడపలేదన్నారు. కేసీఆర్ అప్పులు చేసి వెళ్లారు%ౕ% అప్పులు పూడ్చడం తోనే కాంగ్రెస్ కు సరిపోతుందని చురకలు అంటించారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ లు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.



## మా పథకాలనే కాపీ కొడుతున్నారు..ఉచిత విద్య తప్ప

### -సీఎం అరవింద్ కేజ్రీవాల్

**టీ మీడియా, డిసెంబర్ 6,ఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలనే ఇతర పార్టీలు కాపీ కొడుతున్నాయని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. వీటిలో ఉచిత విద్యుత్ హామీని మాత్రమే అమలు చేస్తున్నారని, ఉచిత విద్య గురించి ఏ ఒక్క పార్టీ కూడా హామీ ఇవ్వడంలేదని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి విమర్శలు చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. " డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరో 15 ఏళ్లపాటు జీవించి ఉంటే దేశంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంతో మెరుగుపరిచేవారు. ప్రస్తుతం ఏ పార్టీ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య ప్రాధాన్యతను గుర్తించడంలేదు. కొన్ని పార్టీలు ఆప్ హామీలను కాపీ కొట్టి.. పథకాలను అమలు చేస్తున్నాయి. కానీ, ఉచిత విద్య గురించి మాత్రం మాట్లాడటంలేదు. ఉచిత విద్య హామీ ఆప్ మాత్రమే ఇవ్వగలదు. విద్యారంగ అభివృద్ధికి ఆప్ ఎంతో కృషి చేసింది" అని కేజ్రీవాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఆప్ నుంచి అధికారాన్ని లాక్కునేందుకు ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కానీ, ప్రజలకు సేవ చేసేందుకే ఆప్ ఉందని, దేశాభివృద్ధి కోసం చేసే పోరాటంలో తమ విధానాలను వదులుకోలేమని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.


## 100 అక్రమ వెబ్‌సైట్లను బ్లాక్ చేసిన కేంద్రం



**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ :** మోసపూరిత పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతన్న 100 వెబ్‌సైట్‌లపై కేంద్రం నిషేధం విధించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) సిఫారసు మేరకు ఆ వెబ్‌సైట్లపై చర్యలు తీసుకున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. టాస్క్ బేస్డ్ లేదా వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడి సంబంధిత ఆర్థిక నేరాలను సులభతరం చేసే ఈ వెబ్‌సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఎంహెచ్‌ఏ తెలిపింది. డిజిటల్ ప్రకటనలు, చాట్ మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు వెల్లడించింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన నగదును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఏటీఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని గుర్తించినట్లు ఎంహెచ్‌ఏ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వెబ్‌సైట్‌లు గూగుల్, మెటా వంటి ప్లాట్‌ఫారమ్‌లలో 'ఇంట్లోనే ఉంటూ సంపాదించడం ఎలా' వంటి ప్రకటనలతో రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులను టార్గెట్ చేస్తున్నట్లు తెలిపింది. యాడ్స్ క్లిక్ చేయగానే.. వారి ఏజెంట్లు వాట్సప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల్లో యూజర్లతో మాట్లాడుతారు. వీడియోలు లైక్ చేయడం, సబ్‌స్క్రైబ్ చేయడం, రేటింగ్ ఇవ్వడం వంటి టాస్క్‌లు చేయాల్సిందిగా బాధితులను ట్రాక్ చేస్తారు. మొదట్లో టాస్క్ పూర్తి చేసిన తర్వాత కొంత కమిషన్ ఇస్తారు. ఆ తర్వాత పెట్టుబడులు పెట్టాలని .. దీంతో మరింత అధిక ఆదాయం పొందవచ్చని ఆశచూపుతారు. దీంతో బాధితులు అధిక మొత్తాన్ని డిపాజిట్ చేసినపుడు వారి డిపాజిట్లను నిలిపివేస్తుంటారు. దీంతో తాము మోసపోయామని బాధితులకు తెలుస్తుందని ఎంహెచ్‌ఏ తెలిపింది. అయితే, ఈ వెబ్‌సైట్ల వివరాలను వెల్లడించలేదు.

## పార్లమెంటుపై డిసెంబర్ 13 లోగా దాడి చేస్తాం

### - గురుపత్వంత్ సింగ్



**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్ :** ఖలిస్థాన్ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్, ఎస్ఎఫ్‌జే సంస్థ అధినేత గురు పత్వంత్ సింగ్ పన్నూన్ తాజాగా మరోసారి బెదిరిం పులకు పాల్పడ్డాడు. ఈనెల 13 లేదా ఒక్కరోజు ముందు రోజైనా పార్ల మెంట్‌పై దాడి చేస్తామని హెచ్చరించాడు ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని సోషల్ మీడియా ద్వారా విడుదల చేశాడు. ఈ వీడియోకి 'ఢిల్లీ బనేగా ఖలిస్థాన్,ఢిల్లీ ఖలిస్థాన్‌గా మారబోతోంది, అనే శీర్షికతో వీడియో రిలీజ్ చేశాడు. ఈనెల 13వ తేదీ లేదా అంతకంటే ముందే భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదిరించాడు. 2001 పార్లమెంట్ దాడి దోషి అఫ్జల్ గురు పోస్టర్‌ను కూడా అందులో ప్రదర్శిం చాడు. ఈ వీడియోలో తనని చంపేందుకు భారత ఏజెన్సీలు చేసిన కుట్ర విఫలమైందని అన్నారు. కాగా, డిసెంబర్ 13వ తేదీకి పార్లమెంట్ భవనంపై ఉగ్రవాదులు దాడి జరిపి 22 ఏళ్లు నిండనుంది. 2001 డిసెంబర్ 13వ తేదీ రోజు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈనెల 4వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసా గనున్నాయి. సమావేశాలు జరుగుతన్న వేళ ఇలా ఖలిస్థాన్ ఉగ్రవాది నుంచి బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. పన్నూన్ బెదిరింపుల వీడియో బయటకు రావడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. పార్లమెంట్ పరిసరాల్లో సెక్యూరిటీని మరింత టైట్ చేశాయి. అన్ని వాహ నాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అదే సమ యంలో కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## వృద్ధురాలికి శాలువాతో ఘన సన్మానం



**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో కిష్టమ్మ అనే వృద్ధురాలికి మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వృద్ధురాలికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. వనపర్తి పట్టణంలోని చేయూత వృద్ధాశ్రయంలో మొన్న జరిగిన రేవంత్ రెడ్డి పుట్టినరోజున ఆశ్రమంలో 100 సంవత్సరాల పైబడిన కిష్టమ్మ అనే వృద్ధురాలు ఆశ్రమంలో వృద్ధులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. ఆశ్రమంలో వృద్ధులు కోరుకున్నట్టే మన పాలమూరు ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రకటించడం జరిగింది. కావున ఆశ్రమంలో కిష్టమ్మ వృద్ధురాలికి ఇనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతున్నాడు అని ఆ వృద్ధురాలికి చెప్పడం జరిగింది. ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఆమెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, మాజీ కౌన్సిలర్ ప్రేమలీల , సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్షద్, గంధం చిట్టెమ్మ, జయమ్మ , వెంకటేష్, భాస్కర్, శ్రీధర్, లోక్య నాయక్, శ్రీనివాసులు, విజయ్, అనిల్, మహేష్ , అనిల్, బొల్లి శేఖర్, గంధం విజయ్, ఆంజనేయ, చిట్యాల వెంకటేష్, కిషన్, ఎండి రుక్కు మైనుద్దీన్, ఎన్ రాములు బలరాం తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం కారణంగానే సమావేశానికి హాజరుకాలేదు

### - బీహార్ సిఎం నితీష్‌కుమార్



**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ :** బిజెపియేతర ప్రతిపక్షాల ఐక్య వేదిక 'ఇండియా' ఫోరం సమావేశం వాయిదా పడటంపై బీహార్ ముఖ్యమంత్రి, జెడి (యు) అధ్యక్షుడు నితీష్‌కుమార్ స్పందించారు. తనకు జ్వరం వచ్చిందని, అందుకే ఢిల్లీ వెళ్లలేకపోయానని బుధవారం మీడియాకి వెల్లడించారు. "ఈ సమావేశానికి నేను హాజరుకావడం లేదని వార్తలు వచ్చాయి. అది ఎలా సాధ్యమవుతుంది. నేను హాజరుకాకపోతే ఎలా ? నాకు జ్వరం వచ్చింది. అందుకే నో చెప్పాను. కూటమి తదుపరి సమావేశానికి నేను తప్పకుండా వెళతాను " అని పేర్కొన్నారు. ఇండియా కూటమిని ముందుకు నడిపించడంలో కాంగ్రెస్ విఫలమైందని గతంలో నితీష్‌కుమార్ విమర్శించిన సంగతి తెలిసిందే. గత నెలలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న సమయంలోనూ .. జాతీయ ఎన్నికలకు సన్నద్ధం కావడంలో కాంగ్రెస్ విఫలమైందని నితీష్ కుమార్ విమర్శించారు. ఈ అంశంపై మాట్లాడుతూ.. చర్చలు పురోగమించాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. వచ్చే సమావేశంలో కాంగ్రెస్‌కి ఈ విషయం చెబుతానని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలకు ఏడాదికంటే తక్కువ సమయం ఉందని, చర్చలను వేగవంతం చేయాలని, అన్ని పార్టీలు కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఉమ్మడి అజెండాతో అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని, వ్యక్తిగత అజెండా ఉండకూడదని స్పష్టం చేశారు. వాస్తవానికి బుధవారం మధ్యాహ్నం జరగాల్సిన ఇండియా ఫోరం సమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. నితీష్‌కుమార్, టిఎంసి అధ్యక్షులు మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తదితరులు సమావేశానికి హాజరుకాలేమని ప్రకటించారు. దీంతో ఈ సమావేశం డిసెంబర్ మూడో వారానికి వాయిదా పడింది.

## సీఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం.. ముఖ్యనేతలకు ఆహ్వానాలు



**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్ :** తెలంగాణ నూతన సీఎంగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, వివిధ రాజకీయ పార్టీల నేతలకు ఆహ్వానాలు పంపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకలను రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి స్వయంగా ఆహ్వానించారు.ఏపీ సీఎం జగన్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, టిడిపి అధినేత చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులకు ఆహ్వానాలు పంపారు. సీనియర్ నేతలు చిదంబరం, అశోక్ గహ్లాత్, దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, మీరాకుమార్, కుంతియా, భూపేష్ బఘేల్, అశోక్ చవాన్, వాయలార్ రవి, సుశీల్‌కుమార్ శిందే, మాణికం ఠాగూర్, కురియన్ తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, గాదె ఇన్నయ్య, ప్రొఫెసర్ హరగోపాల్, కంచె ఐలయ్యలతో పాటు వివిధ కులసంఘాల నేతలను ఆహ్వానించారు. పలువురు సినీ ప్రముఖులకు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తోంది.

## మహిళలకు ఉపాధిపై అవగాహన సదస్సు




**టీ మీడియా, డిసెంబర్ 6, మహానంది:** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో రెండవ సచివాలయం వద్ద నాబార్డ్ వారి సహకారంతో మిరాకిల్ ఎడ్యుకేషన్ నల్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యామ్నాయ జీవన ఉపాధి కోసం జనపనార కాటన్ బ్యాగుల తయారీ విధానం పై శిక్షణ బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, డి ఆర్ డి ఏ డిపిఎం బాబురావు, మిరాకిల్ స్వచ్ఛంద సంస్థ సీఈవో మహమ్మద్ జావీద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 26 వరకు మిరాకిల్ ఎడ్యుకేషన్ సోషల్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెండవ సచివాలయం వద్ద ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళ అభివృద్ధి కొరకు ఉపాధి కల్పన నిమిత్తం, మహానంది మండలంలోని పరిసర ప్రాంతాలలో సుమారు 100 మందికి ఈ శిక్షణ అందించడం జరుగుతుందని, అంతేకాకుండా వీరికి శిక్షణ అనంతరం తయారు చేసినటువంటి బ్యాగులను మార్కెట్ చేసుకునేందుకు దారి చూపుతారన్నారు.

రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్లాస్టిక్ నిర్మూలన నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ శిక్షణ మహిళలకు వారి మనుగడకు ఎంతో సహకారంగా ఉంటుందని, చేయూత అవుతుందని, అందుచేత చిత్తశుద్ధితో శిక్షణ పూర్తిగా అభ్యసించి వాటిపై జీవనోపాధి పొందాలని తెలిపారు. సీఈఓ జావీద్ మాట్లాడుతూ మహిళలకు అనేక రకాల చేతివృత్తులపై శిక్షణనిస్తూ ,మహిళల అభివృద్ధికి తోడ్పడడమే సమస్త యొక్క లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి, ఎంపీటీసీ నరసింహులు, డిసిసి బ్యాంక్ నంద్యాల బ్రాంచ్ మేనేజర్ భాష, సీసీ లక్ష్మి, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నూర్, ట్రైనర్ నబి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్ శాంతికుమారి



**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికోసం హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియం లో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న పనులను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం పరిశీలించారు. డీజీపీ రవి గుప్తా, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌లతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. శానిటేషన్ ఏర్పాట్లను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార సమయంలో మార్పులు చేశారు. ముందుగా ప్రకటించిన ప్రకారం గురువారం ఉదయం 10.28 గంటలకు ఎల్బీ స్టేడియంలో ఆయన రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఆ సమయంలో మార్పులు చేశారు. గురువారం మధ్యాహ్నం 1.04 గంటలకు ప్రమాణస్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. అయితే ప్రమాణస్వీకార వేదికలో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎల్బీ స్టేడియంలోనే ఆయన ప్రమాణస్వీకారం కార్యక్రమం జరుగనుంది.

## భార్య, పిల్లల్ని చంపేసి వైద్యుడి ఆత్మహత్య..

### -యూపీలో ఘోరం



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ :** ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఘోరం జరిగింది. ఓ వైద్యుడు తన భార్యను, ఇద్దరు పిల్లల్ని హత్య చేసి తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఒక్కసారిగా రాయ్‌బరేలీ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సిటీలోని రైల్వే కాలనీలో ఈ ఘటన జరిగింది. డాక్టర్ అరుణ్ కుమార్ రైల్వేలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. కంటి నిపుణుడు అయిన అరుణ్ కుమార్ రాయ్ బరేలీలోని మెడ్రన్ రైల్ కోచ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. అయితే అతను గత కొంతకాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అతని స్వస్థలం మీర్జాపూర్, ఉద్యోగరీత్యా రాయ్‌బరేలీలో ఉంటున్నారు. చివరిసారిగా ఆదివారం రోజున కనిపించాడు. రెండు రోజులుగా విధులకు రాకపోవడంతో అతని సహచర ఉద్యోగులు అతని ఇంటికి వెళ్ళారు. అయితే డోర్ బెల్ ఎంత కొట్టినా బయటకు రాకపోవడంతో తలుపులు పగలకొట్టి లోపలికి వెళ్లడంతో వారంతా షాక్‌కి గురయ్యారు. భార్య అర్చన, కుమార్తె ఆదివా(12), కుమారుడు ఆరవ్ (4) మృతదేహాలు కనిపించాయి. ఘటనాస్థలంలో సుత్తి, రక్తపు మరకలు, ఇంజెక్షన్లు లభించాయి. ఇదంతా గమనించి పోలీసులకు సమాచారం అందించారు. భార్యా పిల్లల్ని సుత్తితో కొట్టి చంపినట్లు తెలుస్తోంది. డాక్టర్ ముందుగా వీరిని చంపేసి ఆ తర్వాత మణికట్టు కోసుకున్నాడు, అది విఫలం కావడంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోస్టుమార్టం తర్వాత మరిన్ని వివరాలను వెల్లడిస్తామని రాయ్‌బరేలీ ఎస్పీ అలోక్ ప్రియదర్శి తెలిపారు. డాక్టర్ తన రోగులతో, ఇతరులతో మంచిగానే ప్రవర్తించే వాడని, కుటుంబ సమస్యల కారణంగానే ఈ ఘటన జరిగి ఉండవచ్చని స్థానికులు తెలిపారు. పోలీసులు సహోద్యోగుల్ని, ఇతర స్థానికులను విచారించగా.. ఇటీవల డాక్టర్ అరుణ్ కుమార్ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారని, అన్నింటికి కోపం తెచ్చుకుంటున్నాడని తెలిసింది.

# అంబేద్కర్ ఆశయాలను మోదీ ప్రభుత్వం ఆచరిస్తోంది

**- గవర్నర్ తమిళి సై**



**టీ మీడియా, డిసెంబర్ 6, హైదరాబాద్:** భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆచరిస్తోందని గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. డిజిటల్ ఇండియాలో మోదీ ప్రభుత్వం తనదైన ముద్ర వేసుకుందన్నారు. అంబేద్కర్ గొప్ప నాయకుడు, నేర్పరి అంటూ కొనియాడారు. అంబేద్కర్ అంటే వ్యక్తిగతంగా తనకు చాలా గౌరవం అని, ఆయన రాజ్యాంగం గురించి తెలిసెందుకు ప్రధాని మోదీ భీమ్ యాప్‌ను ప్రారంభించారని గవర్నర్ తమిళి సై అన్నారు. ఏ దేశంలో అయితే మహిళల అభివృద్ధి జరుగుతుందో... ఆ దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ అన్నారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని తమిళి సై సూచించారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలిసి ఘన నివాళులు అర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలో బుధవారం భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 76వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ గారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సమర యోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇందుకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళలకు సమొచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది కమాన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆయన రాసిన భారత రాజ్యాంగం ఇప్పటికీ అమలు పరుస్తున్నాము. అంబేద్కర్ అంటే ఒక కులానికి కాదు అన్ని మతాలకు ఆదర్శం అంబేద్కర్ అందరివాడు అని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, కౌన్సిలర్ చీర్ల సత్యం ,కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, కౌన్సిలర్ జయసుధ, మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ నాయకులు సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ విభాగాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు పూలమాలతో ఘన నివాళులు

**- జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష**



**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ వల్లే తెలంగాణ రాష్ట్రం సహకారం అయింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీజేస్ శ్రేణులు మిత్రులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల వల్లే స్ఫూర్తి గా అభివృద్ధి తీసుకుని సాధించాలని అన్నారు అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మేరీషీ సంఘం ప్రెసిడెంట్. శంకర్ బాబు, స్వేచ్ఛ జేఏసీ. అధ్యక్షులు ఆదం రాజు, నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు చింతకుంట రాజు, సీనియర్ దళిత నాయకులు బాలరాజు, ఉప్పరి రాజు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డికి బిఅర్ఎస్ ఘన నివాళులు




**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** బిఅర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు జనగామ జిల్లా పరిషత్ ఛైర్మెన్, జిల్లా పార్టీ అధ్యక్షులు పి.సంపత్ రెడ్డి హఠాత్తుగా గుండేపోటుతో మరణించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ పార్టీ నాయకులతో కలసి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపత్ రెడ్డి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా పార్టీకి అండగా నిలిచారని వారి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో వుండాలని ఆ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమములో మార్కెట్ ఛైర్మెన్ పి.రమేష్ గౌడ్, బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్, జి.రాములు యాదవ్,మీడియా కన్వీనర్ నందిమళ్ల.అశోక్ కౌన్సిలర్స్ బండారు. కృష్ణ,నాగన్న యాదవ్, నాయకులు ఉంగ్లమ. తిరుమల్,గంధం.పరంజ్యోతి, శరవంద, కృష్ణ,స్టార్.రహీమ్, నందిమల్ల.రమేష్, డ్యానియల్, గంధం.కుమార్,శాంతి, పి.వెంకటేష్,రాంచందర్,విష్ణు పాల్గొన్నారు.

## మహనీయునికి ఘన నివాళులు

**- బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్**



**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు బలహీనవర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వల్లే తెలంగాణ రాష్ట్రం కళ సాకారమైంది



**టీ మీడియా, డిసెంబర్ 6, వనపర్తి బ్యూరో :** డాక్టర్. బి.అర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బి.అర్.ఎస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్.అంబేద్కర్ చిన్న రాష్టల వల్ల అభివృద్ధి సాధ్యమని అన్నారు.అది స్ఫూర్తిగా తీసుకుని కె.సి.అర్ రాష్ట్రాన్ని సాధించారు అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి అందరం కలిసి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో ఛైర్మెన్,వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, బి.లక్ష్మయ్య, జి.రాములు యాదవ్,పి.రమేష్ గౌడ్,గంధం.బాలపేరుమీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, ఎన్.శ్యామ్,కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,నాయకులు కృష్ణ, స్టార్.రహీమ్,గంధం.పరంజ్యోతి,శరవంద, డ్యానియల్, సయ్యద్. జమీల్, నందిమల్ల.రమేష్,గంధం.శాంతికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బీఆర్. అంబేద్కర్

**జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య**



**టీ మీడియా, డిసెంబర్ 6, జవహర్ నగర్ :** ప్రపంచ మేధావి బీఆర్ అంబేద్కర్ దేశానికి నిజమైన మార్గదర్శకుడు, దిక్సూచి, గొప్ప దార్శనికుడు అని మేయర్ మేకల కావ్య కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బాలాజీనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ మార్గమే యావత్ భారతదేశానికి అనుసరణీయమని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే పేద ప్రజలకు కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మహనీయుల కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి తొలి సంతకం..!

**-రజనీ ఉద్యోగ నియామక ఫైల్**

**-ఆరు గ్యారంటీ పథకాల అమలు**



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు సంబంధించి ఎల్బీ స్టేడియంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉంటే.. రేవంత్ రెడ్డి తొలి సంతకం దేనిపై చేస్తాడు అనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో.. పార్టీ మొదటి నుంచి చెప్పుకుంటూ వచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఫైల్ మీద తొలి సంతకం చేయాలని నిర్ణయించారు. కాగా.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రజినీ అనే మరుగుజ్జు అమ్మాయికి తొలి ఉద్యోగం ఇస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి తొలి హామీ ఇచ్చారు. ఇప్పుడు తానే స్వయంగా ముఖ్యమంత్రిగా రజినీకి తొలి ఉద్యోగం ఇస్తూ.. రేవంత్ సంతకం చేయబోతున్నారు. కాంగ్రెస్ పై తనకున్న నమ్మకంతోనే రేవంత్ రెడ్డిని కలిసి తన సమస్యను చెప్పుకున్నానని రజినీ తెలిపింది. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిందని.. తనకు ఉద్యోగం రాబోతుందని అంటోంది. అయితే తొలి ఉద్యోగం తనదే కావడంపై రజినీ సంతోషం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రేపు ప్రమాణస్వీకారం అనంతరం.. వికలాంగురాలు రజినీకి మొదటి ఉద్యోగంపై రేవంత్ మొదటి సంతకం చేయనున్నారు. అందుకోసం.. ఏర్పాటు చేయాలని అధికారులకు రేవంత్ ఆదేశం ఇచ్చారు. ఎన్నికలకు ముందు అక్టోబర్ 17 న గాంధీ భవన్ లో రేవంత్ ను కలిసిన రజినీ.. ఎంఏ చదివిన రజినీ ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపింది. ఎవరు ప్రయివేటు సంస్థలో కూడా ఉద్యోగం ఇవ్వడం లేదని రేవంత్ తో ఆరోజు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో.. ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి రజనీని రావాలని రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపారు. ఎల్బీ స్టేడియంలో రజనీ ఉద్యోగ నియామక ఫైల్ మీద రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో సంతకం చేయనున్నారు.

# ప్రమాణస్వీకారం కు కేసీఆర్ వస్తారా..?



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ నూతన సీఎంగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, వివిధ రాజకీయ పార్టీల నేతలకు టీపీసీసీ ఆహ్వానాలు పంపింది. ఏపీ సీఎం జగన్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్, టీడీపీ అధినేత చంద్రబాబులను ఆహ్వానించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకలను రేవంత్‌రెడ్డే ఢిల్లీ వెళ్లి స్వయంగా ఆహ్వానించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులకు ఆహ్వానాలు పంపారు. సీనియర్ నేతలు చిదంబరం, అశోక్ గహ్లోత్, దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, మీరాకుమార్, కుంతియా, భూపేష్ బఘేల్, అశోక్ చవాన్, వాయలార్ రవి, సుశీల్‌కుమార్ శిందే, మాణికం ఠాగూర్, కురియన్‌లను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. వీరితో పాటు తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఆహ్వానం పంపారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, గాదె ఇన్నయ్య, ప్రొఫెసర్ హరగోపాల్, కంచె ఐలయ్యలతో పాటు వివిధసంఘాల నేతలను ఆహ్వానించారు. ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా పలువురు సినీ ప్రముఖులకు కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున ఆహ్వానాలు పంపారు.కేసీఆర్ వస్తారా%ొా%రేవంత్ రెడ్డి సీఎం ప్రమాణ స్వీకారానికి తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు కూడా ఆహ్వానం పంపారు. ఇప్పుడు కేసీఆర్ ఈ కార్యక్రమానికి వస్తాడా.. లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. రేపు మధ్యాహ్నం 1గంటకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం మొదలు కానుంది.

## అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన 10 మంది బిజెపి ఎంపిల రాజీనామా



**టీ మీడియా, డిసెంబర్ 6న్యూఢిల్లీ :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన 12 మంది బిజెపి ఎంపిలలో పది మంది బుధవారం పార్లమెంటుకు రాజీనామా చేశారు. వీరిలో కేంద్రమంత్రులు నరేంద్రసింగ్ తోమర్, ప్రహ్లాద్ పటేల్ సహా రితి పాఠక్, రాకేశ్ సింగ్, ఉదయ్ ప్రతాప్ సింగ్, రాజస్థాన్ నుండి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, దియా కుమారి, ఛత్తీస్‌గఢ్ నుండి అరుణ్ సావో, గోమతి సాయి ఉన్నారు. వీరితో పాటు రాజ్యసభ ఎంపీ కిరోరిలాల్ మీనా కూడా రాజీనామా చేశారు. వీరు మంత్రి వర్గం నుండి కూడా వైదొలగనున్నట్లు సమాచారం.అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన 12 మంది ఎంపీలలో పది మంది ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి. నడ్డాను కలిసిన అనంతరం తమ రాజీనామా లేఖలను లోక్‌సభ స్పీకర్‌కు అందజేశారు. రాజస్థాన్‌లోని అల్వార్ నుండి గెలుపొందిన బాబా బాలక్ నాథ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లోని సర్గుజాలో విజయం సాధించిన రేణుకా సింగ్‌లు కూడా త్వరలో రాజీనామా చేస్తారని మీడియాకు తెలిపారు. నేడు పార్లమెంటుకు రాజీనామా చేసిన బిజెపి నేతలు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల రేసులో కూడా ఉన్నట్లు సమాచారం.రాజీనామాలు విధానపరమైనవని వారు పేర్కొన్నారు. ఒక వ్యక్తి ఒక రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా మరియు పార్లమెంటు సభ్యునిగా కొనసాగేందుకు రాజ్యాంగం అనుమతించదు. తాను ఎంపి పదవికి రాజీనామా చేశానని, త్వరలో మంత్రివర్గానికి కూడా రాజీనామా చేస్తానని ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ పటేల్ పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో బిజెపి విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## 839 ఎకరాలలో నేలకొరిగిన అరటి

**-ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు**



**టీ మీడియా, డిసెంబర్ 6,రైల్వేకోడూరు :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలో గత మూడు రోజులుగా మీచోంగ్ తుఫాను కారణంగా 469 మంది రైతులకు చెందిన 839 ఎకరాలలో అరటి పంట నేలకొరిగింది. అందులో అనంతరాజుపేట 1 పరిధిలో 23 మంది రైతులకు చెందిన 45 ఎకరాలలో, బొజ్జవారిపల్లెలో ముగ్గురు రైతులకు చెందిన మూడు ఎకరాలలో, అనంతరాజుపేట 2 పరిధిలో ముగ్గురు రైతులకు చెందిన నాలుగు ఎకరాలలో, ఉర్లగట్టుపోడులో 25 మంది రైతులకు చెందిన 60 ఎకరాలలో రాఘవ రాజుపురంలో 45 మందికి చెందిన 61 ఎకరాలలో, విపిఆర్ కంద్రికలో 180 మంది రైతులకు చెందిన 260 ఎకరాలలో, గంగరాజు పోడులో 21 రైతులకు చెందిన 40 ఎకరాలలో, ఉప్పరపల్లెలో 55 మంది రైతులకు చెందిన 110 ఎకరాలలో,ఈ యానాది పల్లెలో ఆరు మంది రైతులకు చెందిన 15 ఎకరాలలో, సెట్టిగుంటలో ఇద్దరు రైతులకు చెందిన రెండు ఎకరాలలో, వెంకటరెడ్డి పల్లెలో 20 మంది రైతులకు చెందిన 59 ఎకరాలలో, మైసూర్ వారి పల్లెకు చెందిన నలుగురు రైతులకు చెందిన ఆరు ఎకరాలలో, ఓబనపల్లె 1,2లో 18 మంది రైతులకు చెందిన 30 ఎకరాలలో, రెడ్డివారి పల్లెలో 16 మంది రైతులకు చెందిన 22 ఎకరాలలో, 16 మంది రైతులకు చెందిన 27 ఎకరాలలో, వివి కంద్రికలో 12 మంది రైతులకు చెందిన 15 ఎకరాలలో, అరటిపంట నేల కొరిగింది. రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేసి తీరా పంట కోతకు వచ్చే సమయానికి తుఫాన్లు కారణంగా పంట నష్టపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం నామమాత్రంగా పంట నష్టపరిహారం అందిస్తుందని ఇది ఏ మూలకు చాలాదని పంట నష్టపరిహారం పెంచి ఆదుకోవాలని లేకుంటే ఆత్మహత్యలు శరణ్యమని రైతులు వాపోతున్నారు.

## మురుగు డ్రైన్లను పట్టించుకోలేదు

**-బాధితులకు భోజనాలు ఏర్పాటు**

**-ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నిమ్మల పర్యటన**



**టీ మీడియా, డిసెంబర్ 6,పాలకొల్లు :** వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాలలో మురుగు డ్రైన్లను పట్టించుకోకపోవడం వల్లనే పాలకొల్లు పట్టణంలో పలు ప్రాంతాలు వర్షపు నీటికి ముంపు గురయ్యాయని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన బుధవారం పట్టణంలో వర్షానికి ముంపుకు గురైన ప్రాంతాల్లో పర్యటించారు. పలు నివాస కాలనీలు చెరువులుగా మారడం, ఇళ్లల్లోకి నీరు చేరడం వంటి పరిస్థితులను చూశారు. ముంపు ప్రాంత వాసులు తమ అవస్థలను ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. 27వ వార్డు ఛాంబర్స్ కళాశాల వెనుక నివాస కాలనీవాసులు ఇళ్లలో వంట చేసుకునే అవకాశం కూడా లేకపోవడంతో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పురపాలక డ్రైన్లలో మురుగు నీరు లాగే ప్రధాన దమయ్యపర్తి, బెజవాడ కోడు, మొగల్తూరు మురుగు డ్రైన్లలో తట్ట మట్టి తీయకపోవడం వల్లే ఈ దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టం జరగడం సహజమేనైనా కొంతమేర తగ్గించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ 1.80 కోట్లతో దమయపర్తి మురుగు డ్రైన్ పనులను కొంతమేర చేపట్టమన్నారు. పట్నంలో పూర్తిగా ముంపు సమస్య ఎదురు కాకుండా ఉండేలా నాటి సిఎం చంద్రబాబు సహకారంతో ఇరిగేషన్ ద్వారా మరో 6 కోట్లు నిధులు మంజూరు చేయించి రూ 1.40 కోట్ల పని జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులను నిలిపేయడం వల్లనే ఉపయోగం లేకుండా పోయిందన్నారు. రోడ్ల మీద రోడ్లు వేస్తున్నారే గాని అవసరమైన డ్రైన్స్ ను పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయేది ప్రజా ప్రభుత్వమేనని మీకు కష్టాలు లేకుండా మురుగు డ్రైన్ల ప్రక్షాళన పనులు పూర్తిస్థాయిలో చేపడతానని హామీ ఇచ్చారు. ఇంకా టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, జివి ,కర్నేన గౌరు నాయుడు, మామిడి శెట్టి పెద్దిరాజు, కొలాటి పెద్ది రాజు, కడలి గోపాల రావు, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, బోనం నాని, జానీ, కోడి విజయ భాస్కర్, జడ్డు రాజేష్, పెన్మెత్స రామభద్రరాజు, కేశవ, అప్పారావు, ముప్పిరి సత్యనారాయణ, ఖండవల్లి నరేంద్ర పాల్గొన్నారు.



## అసౌకర్యాలకు నిలయం.. గద్వాల ఆర్టీసీ బస్టాండ్

**టీ మీడియా, డిసెంబర్ 6,జోగులాంబ గద్వాల :** జిల్లా కేంద్రంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ లో పనులు ఇంకా అసంపూర్తిగానే మిగిలాయి. బస్టాండ్ ప్లాట్ఫారం సగం వరకే నిర్మించి వదిలేయడంతో బస్సులు రివర్స్ తిప్పుకునేందుకు డ్రైవర్లు పడే అవస్థలు అన్ని ఇన్ని కావు.అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో నిర్మించిన దుకాణ సముదాయాలు సైతం ఇప్పటివరకు ప్రారంభించలేదు, టెండర్లు కూడా వేయలేదు. కనీసం ప్రయాణికులు దాహార్తి తీర్చుకునేందుకు గుక్కెడు మంచినీళ్ల సౌకర్యం కూడా బస్టాండ్ లో లేకపోవడంతో ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ఇకపోతే బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలల్లో సైతం శుచి శుభ్రత పాటించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బస్టాండ్ లో ప్రయాణికులు వీక్షించేందుకు కనీసం టీవీలు సైతం ఇక్కడ ఏర్పాటు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు స్పందించి ప్లాట్ ఫారం నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు



## డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**టీ మీడియా, డిసెంబర్ 6, కరీంనగర్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్‌లోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎంతో శ్రమించారన్నారు. రిజర్వు బ్యాంక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి దేశ స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. అలాగే అనేక ఉద్యమాలు చేసి సామాజిక న్యాయం అలుపెరుగని పోరాటం చేశారు. ముఖ్యంగా మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడిన బహుముఖ ప్రజ్ఞశాలి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునిల్ రావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రేవంత్ రెడ్డి పార్టీని నడిపిన విధానం బాగుంది

**-సినీ నిర్మాత బండ్ల గణేష్**



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ స్పందించారు. రేపటి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొా% తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తన కల అన్నారు. తాను చెప్పినట్లుగా జరుగుతున్నందుకు తనకు ఆనందంగా ఉందన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం ఏడో తేదీ అని చెప్పడంతో తాను సంతోషించానన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీని నడిపిన విధానం బాగుందన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాలు గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్రం..

## -పాక్ ఆక్రమిత కశ్మీర్ కూడా మనదే..

## -లోక్‌సభలో అమిత్ షా



अमित शाह, गृह मंत्री

**టీ మీడియా, డిసెంబర్ 6,ఢిల్లీ :**జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లుపై లోక్‌సభలో జోరుగా చర్చ జరిగింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్రం, లోక్‌సభలో జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ, రిజర్వేషన్ బిల్లుల్ని ప్రవేశపెట్టింది. బిల్లు ప్రకారం కశ్మీర్‌లో 47, జమ్మూలో 43 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. పీఓకేలో 24 సీట్లను కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ చేసింది. గతం కంటే కశ్మీర్‌లో అదనంగా ఒకటి, జమ్మూలో ఏడు సీట్లను పెంచింది. కొత్త కోటా ప్రకారం పండిట్లకు 2 అసెంబ్లీ స్థానాలు కేటాయించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ కూడా మనదేని లోక్‌సభలో అమిత్‌షా తెలిపారు. చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ బిల్లు లక్ష్యాలపై అందరూ ఏకీభవిస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం చేసేందుకే ఈ బిల్లు అని అన్నారు. తాను తీసుకొచ్చిన బిల్లు 70 ఏళ్లుగా అన్యాయానికి గురైన, అవమానించిన, పట్టించుకోని వారికి న్యాయం చేసే బిల్లు అంటూ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు గత 70 ఏళ్లలో అన్యాయానికి గురైన వారిని ముందుకు తీసుకెళ్లే బిల్లు అంటూ కేంద్ర హోంమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు సొంత దేశంలో నిర్వాసితులైన వారికి గౌరవం, నాయకత్వం అందిస్తుందన్నారు. ఈ బిల్లును ఎవరూ వ్యతిరేకించనందుకు సంతోషంగా ఉందన్నారు. ఆరు గంటల పాటు చర్చ సాగింది. బిల్లులపై మాట్లాడుతూ.. నిర్వాసిత కశ్మీరీ పండిట్లకు రిజర్వేషన్లు ఇస్తే ఏమవుతుందని అడిగే వారు ఆలోచించాలన్నారు. కాశ్మీరీ పండిట్లకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి గొంతు కశ్మీర్ అసెంబ్లీలో ప్రతిధ్వనిస్తుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసంటూ అమిత్ షా పేర్కొన్నారు. 2019 ఆగస్టు 5-6 తేదీలలో, సంవత్సరాల తరబడి వినిపించని వారి గొంతులను మోడీ జీ వినిపించారని.. నేడు వారు వారి హక్కులను పొందుతున్నారన్నారు. కాశ్మీరీలు నిర్వాసితులైనప్పుడు, వారు తమ దేశంలోనే శరణార్థులుగా మారవలసి వచ్చిందని తెలిపారు. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన నరేంద్ర మోదీ దేశానికి నాయకుడని.. వెనుకబడిన వర్గాల బాధలు, పేదల బాధలు కూడా ఆయనకు తెలుసంటూ అమిత్ షా పేర్కొన్నారు.ఈ బిల్లు ద్వారా ఉగ్రవాదం వల్ల తీవ్ర విషాదాన్ని చవిచూసిన ప్రజలకు బలం చేకూరుతుంది. ఉగ్రవాదం కారణంగా 46,631 కుటుంబాలు, 15,7967 మంది తమ నగరాలను విడిచిపెట్టి ఇతర రాష్ట్రాల్లో నివసిస్తున్నారని షా చెప్పారుజమ్మూలో 43 అసెంబ్లీ సీట్లు, కాశ్మీర్‌లో 47, పీఓకేకి 24 అసెంబ్లీ సీట్లు..లిపాకిస్తాన్‌తో మొదటి యుద్ధం తర్వాత, 31779 కుటుంబాలు నుంచీ నిరాశ్రయులయ్యాయి. 26319 కుటుంబాలు జమ్మూ, కాశ్మీర్‌లో స్థిరపడ్డాయి, 5460 కుటుంబాలు దేశవ్యాప్తంగా స్థిరపడ్డాయి.

## రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం సమయంలో మార్పు

### ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు



**టీ మీడియా, డిసెంబర్ 6,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం %% ఉదయం 10.28 గంటలకు ఆయన ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. అయితే సమయంలో స్వల్ప మార్పు చేశారు. రేపు మధ్యాహ్నం 1.04 గంటలకు రేవంత్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.మరోవైపు, ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం సన్నద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే వంటి అగ్రనేతలతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి రానుండటంతో పటిష్టమైన భద్రతను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సిఎస్ శాంతికుమారి, డిజిపి రవిగుప్తా, ఇతర శాఖల ఉన్నతాధికారులు పరిశీలించారు. చేస్తున్న ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై డిజిపి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు సిఎస్ అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై ఎల్బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నేతలతోపాటు పోలీసు, సాధారణ పరిపాలన శాఖ అధికారులు చర్చించారు.

## బిఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు



**టీ మీడియా, డిసెంబర్ 6, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి రాష్ట్ర నాయకులు రఘునాథ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారతదేశం పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి బి.ఆర్.అంబేద్కర్ ఆయన చెప్పిన రాజ్యాంగ శిల్పంలో ప్రపంచ మానవతా సూత్రాలన్నీ ఇమిడి ఉన్నాయి. స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,లౌకికత్వం, ప్రజాస్వామ్యం ప్రజలకు లభించడానికి తీవ్రంగా కృషి చేశారు.ఆయన జీవితం అంతా అనంత పరిశోధన చేసి కుల నిర్మూలన,అస్పృశ్యత నిర్మూలన, ఆర్థిక సమానతల నిర్మూలనకు బాటలు వేశారు.అణగారిన ప్రజల హక్కుల సిద్ధాంతానికి కర్త అయ్యారు,దానికి చట్ట రూపాన్ని తీసుకొచ్చారు. దళితులకు హక్కులను,గొప్ప జీవితాలను ప్రసాదించిన దాత బి.ఆర్. అంబేద్కర్ అని నేటి విద్యార్థులు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మహంకాళి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు పలిగిరి కనకరాజు, వెంకటేశ్వర్లు,నక్క శ్రీనివాస్, మారపల్లి రాజయ్య, సుగుణకర్,మల్లేష్,సురేందర్, కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పాడి పంటల ద్వారా భూమి సారవంతం అవుతుంది

### - డాక్టర్ సుబ్బారెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 6, మహానంది:** రైతులకు పాడి పంటల ద్వారా భూమి సారవంతం అవుతుందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని పశు వైద్యశాలలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా వి ఎల్ వో సులోచన ఆధ్వర్యంలో నంద్యాల పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటతోపాటు పాడి కూడా ఎంతో అవసరం అన్నారు. పాడి పశువులను పెంచుకోవడం వల్ల పేడా లభిస్తుందని, ఆ పేడ భూమిలో వేస్తే భూమి సారవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎంపీపీ,జెడ్పీటీసీ



**టీ మీడియా, డిసెంబర్ 6, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ సోమేశ్వరమ్మ,జెడ్పీటీసీ వెంకట రమణమ్మ,లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘనం గా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్,అని ఆయన బాల్యం లో జరిగిన అంటరానితనాన్ని కల్లారా చూసి అనుభవించి ఈ దేశం లో కుల నిర్మూలన పోవాలని తన చిన్ననాటి నుండే మనసులో పెట్టుకొని పట్టుదలతో ఉన్నతమైన చదువులు చదివి విదేశాలలో డిగ్రీలు పీజీలు చేసి ప్రపంచం లోనే ఎవరు చేయ లేనని డిగ్రీలు చదివిన ఏకైక మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్,అని అంటరాని కులం లో పుట్టి ఆకాశమంత వెలుగు ను పంచిన ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్,అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, బి.ఆర్.యస్.నాయకులు ధార సింగ్,ఖాదర్ యాదవ్,రాజు నాయుడు,గోపి నాయుడు,ఉగ్ర నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

## శేఖర్ యాదవ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన మాజీ జెడ్పీటీసీ




**టీ మీడియా, డిసెంబర్ 6, చిన్నంబావి :** చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామం లో మంగళవారం రాత్రి అనారోగ్యంతో శేఖర్ యాదవ్,అనే వ్యక్తి మరణించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి వీపనగండ్ల మండల మాజీ జడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్,వారి భౌతిక కాయాన్ని సందర్శించి వారి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.శేఖర్ మృతి గ్రామానికి తీరని లోటు అని వారి మృతి పట్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబానికి ఆర్థిక పరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా జూపల్లి కృష్ణారావు సహకారం తో బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మాజీ జెడ్పీటీసీ తో పాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముష్టి తిరుపతయ్య యాదవ్,కూడా బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు.

## రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

**టీ మీడియా, డిసెంబర్ 6, పెబ్బేరు:** పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో సహజ విధానంతో వివిధ రకాల ధాన్యాల పంటలు, పండ్లతోటలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. సమగ్ర సేద్యంలో ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకం సంపూర్ణ విధానాలపై రైతులకి శిక్షణలో ఇస్తారు. ఇంతేకాకుడా వ్యవసాయ భూములలో భూసారం పెంపు, పండించిన పంటలకు రైతు స్థాయిలోనే విలువ జోడించే పద్ధతులను నిపుణులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వై. వెంకటేశ్వరరావు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రైతులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించనున్నారు. ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు అవగాహన కార్యక్రమం ఉన్నందున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డి మండల ప్రజలను కోరారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా, డిసెంబర్ 6, పెబ్బేరు:** వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి 25వేల మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని హైదరాబాదులోని ఎల్లా హోటల్ లో మంగళవారం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, ఎల్లస్వామి, మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, షకీల్, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఖలిస్థానీ మద్దతుదారుని బెదిరింపులు


### - అప్రమత్తమైన ఢిల్లీ పోలీస్ యంత్రాంగం



**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ :** అమెరికాకు చెందిన ఖలిస్థానీ మద్దతుదారుడు గురుపత్వంత్ సింగ్ పన్ను బెదిరింపులతో బుధవారం ఢిల్లీ పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. డిసెంబర్ 13న పార్లమెంటుపై దాడి చేస్తానంటూ గురుపత్వంత్ సింగ్ పన్ను ఓ విడియో సందేశాన్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్లమెంట్ సమీపంలో భద్రతను కట్టుదిట్టం చేశామని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. కీలక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తున్నామని అన్నారు. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. మొత్తం ఢిల్లీ వ్యాప్తంగా కూడా భద్రతను పెంచామని చెప్పారు. గురుపత్వంత్ విడుదల చేసిన వీడియోలో 2001లో పార్లమెంటుపై దాడి చేసిన నిందితుడు అఫ్జల్ గురు ఫోటో కూడా ఉంది. కెనడాలో దాక్కున్న ఖలిస్తానీ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ నెల 13 న లేదా అంతకంటే ముందే భారత పార్లమెంట్ పై దాడి చేస్తామని హెచ్చరించాడు. ఈమేరకు ఓ వీడియో సందేశాన్ని సోషల్ మీడియా ద్వారా విడుదల చేశాడు. తనను చంపేందుకు భారత ఏజెన్సీలు పన్నిన కుట్రలు విఫలమయ్యాయని పేర్కొన్నాడు.

## కర్ణి సేన చీఫ్ హంతకులను ఎన్‌కౌంటర్ చేయాలి

### - కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్



**టీ మీడియా, డిసెంబర్ 6, జైపూర్ :** శ్రీ రాష్ట్రీయ రాజ్‌పుట్ కర్ణిసేన చీఫ్ సుఖ్దేవ్ సింగ్‌ను చంపిన హంతకులను ఎన్‌కౌంటర్‌లో హతమార్చాలని కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ కచరియవ బుధవారం డిమాండ్ చేశారు. ఇది తీవ్ర పరిస్థితని, సుఖ్దేవ్ సింగ్ హంతకులను ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాలని కచరియవ పేర్కొన్నారు. ప్రజలంతా శాంతితో సంయమనంగా వ్యవహరించాలని కోరారు. కాగా, రాష్ట్రీయ రాజ్‌పుట్ కర్ణి సేన చీఫ్ సుఖ్దేవ్ సింగ్ హత్యకు నిరసనగా కర్ణిసేన, ఇతర గ్రూపులు బుధవారం రాజస్థాన్ బంద్‌కు పిలుపు ఇచ్చాయి. బంద్ పిలుపులో భాగంగా కర్ణి సేన శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. సుఖ్దేవ్ సింగ్ హత్యోదంతంపై న్యాయ విచారణ జరిపించాలని కర్ణి సేన కార్యకర్తలు డిమాండ్ చేశారు. సుఖ్దేవ్ సింగ్‌కు భద్రత కల్పించాలని కోరామని, ఇలాంటి ఘటన జరుగుతుందనే ఆందోళనతో ప్రభుత్వానికి లేఖలు రాశారని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కర్ణి సేన వ్యవస్థాపకుడు లోకేంద్ర సింగ్ కల్వి కుమారుడు భవాని సింగ్ కల్వి వివరించారు. సుఖ్దేవ్ సింగ్‌కు ఎందుకు భద్రత కల్పించలేదనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.ఈ ఘటనపై అసెంబ్లీకి నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దియా కుమారి స్పందిస్తూ కర్ణిసేన చీఫ్ హత్య దిగ్భ్రాంతికి లోనుచేసిందని అన్నారు. ఈ ఘటనను ఖండించేందుకు తనకు మాటలు రావడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. సుఖ్దేవ్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు. సుఖ్దేవ్ సింగ్‌ను మంగళవారం జైపూర్‌లోని ఆయన నివాసంలో సాయుధ దుండగులు కాల్చిచంపిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే.

## భారతీయ సంస్కృతిని కాంగ్రెస్ అవమానిస్తోంది

### - కేంద్ర మంత్రి అనురాగ్ థాకూర్




**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ:** ఉత్తరాది-దక్షిణాది రాష్ట్రాల మధ్య విపక్షాలు చిచ్చు పెడుతున్నాయని, భారతీయ సంస్కృతి, అస్థిత్వాన్ని అవమానించేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ థాకూర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన ఓటమి గురించి విశ్లేషణ చేయకుండా.. దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తుందని మంత్రి అనురాగ్ అన్నారు. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ మంత్రి అనురాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాది గురించి అభ్యంతరకర కామెంట్లు చేస్తున్నారని, సనాతన ధర్మాన్ని కూడా కించపరిచారని, అలాంటి ఘటనల పట్ల సీనియర్ కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మౌనంగా ఉన్నారని మంత్రి ఆరోపించారు. వసుదైక కుటుంబం అన్న సందేశాన్ని ప్రధాని మోదీ వ్యాపింపచేస్తున్నారని, కానీ విపక్షాలు మాత్రం తప్పుడు భాషను వాడుతోందని, మూడు రాష్ట్రాల్లో ఓటమికి ఈవీఎంలను నిందిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదన్నారు. ఓటమి తర్వాత ఆ పార్టీ కారణాలను అన్వేషించలేకపోతున్నదని, వాళ్లు ఈవీఎంలను నిందిస్తున్నారని, సనాతన ధర్మాన్ని, హిందువులను, హిందూ సంస్కృతిని ప్రశ్నిస్తున్నారని కేంద్ర మంత్రి థాకూర్ తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎంపీలు రాజీనామా



**టీ మీడియా, డిసెంబర్ 6, న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు లోక్‌సభ, రాజ్యసభ సభ్యత్వాలను వదులుకున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఎంపీలు, పలువురు కేంద్ర మంత్రులు బుధవారం తమ లోక్‌సభ స్థానాలకు రాజీనామా చేశారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఈ నేతలు పార్లమెంట్‌లోని స్పీకర్ కార్యాలయంలో తమ రాజీనామాలను సమర్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 12 మంది బీజేపీ ఎంపీల్లో 10 మంది బుధవారం ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారని, ఆ తర్వాత లోక్‌సభకు రాజీనామాలు సమర్పించారని బీజేపీ వర్గాలు తెలిపాయి. జేపీ నడ్డా వారిని స్పీకర్ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు వెల్లడించాయి. కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి రాజీనామా సమర్పించిన వారిలో కేంద్ర మంత్రులు నరేంద్ర తోమర్, ప్రహ్లాద్ పటేల్, ఎంపీలు రితీ పాఠక్, రాకేష్ సింగ్, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో గెలిచిన ఉదయ్ ప్రతాప్ సింగ్ ఉన్నారు. అలాగే రాజస్థాన్‌లో పోటీ చేసి విజయం సాధించిన కేంద్ర మంత్రి రాజ్యవర్ధన్ రాథోడ్, దియా కుమార్, ఛత్తీస్‌గఢ్ నుంచి గెలిచిన అరుణ్ సావో ఆన్స్ గోమతి సాయి తమ రాజీనామాలు సమర్పించారు. మరోవైపు రాజ్యసభ ఎంపీగా ఉన్న కిరోరి లాల్ మీనా కూడా రాజ్యసభ ఛైర్మన్‌కు రాజీనామా సమర్పించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎంపీలు బాబా బాలక్‌నాథ్, రేణుకా సింగ్ ఇంకా రాజీనామాలు సమర్పించలేదు. వారు కూడా రాజీనామాలు చేస్తారని సమాచారం.

## ప్రజా సమస్యల పరిష్కారం లో బిఆర్ఎస్ ముందు

### -జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



**టీ మీడియా, డిసెంబర్ 6,మంథని ప్రతినిధి :**6తెలంగాణ ఎన్నికల ఫలితల నేపథ్యంలో గెలు పోటములతో సంబంధం లేకుండా మంథని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మంథనిలోని పాత పెట్రోల్ పంపు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటం చేస్తామన్నారు.ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండ గడతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు...

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### - ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి




**టీ మీడియా, డిసెంబరు 6, వనపర్తి బ్యూరో :** పెద్దమందడి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితమే ఉప్పరి భీమయ్య తన పెద్ద కుమారుని కోల్పోవడం జరిగింది. అదేవిధంగా ఉప్పరి భీమయ్య పెద్ద కొడుకు చనిపోయిన ఆవేదనతో కుంగి కృషించిన ఉప్పరి మోత్కల భీమయ్య కూడా మరణించడం జరిగింది. ఈ వార్తను తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఉప్పరి భీమయ్య అంత్యక్రియలకు సహాయార్థం పదివేల రూపాయలను 10000 లను తూడి మెగా రెడ్డి పెద్దమందడి గ్రామ సర్పంచ్ అయినటువంటి వెంకట స్వామి , మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి బుచ్చన్న, రియాజ్ , మాజీ ఉపసర్పంచ్ జావేద్ , టైలర్ రవి, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, రాఘవేందర్, రాజశేఖర్, ఉషన్న, హనుమంతు, సాయికుమార్, కర్రి వెంకటన్న, రాజశేఖర్, మన్యం, అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా వారికి సహాయాన్ని అందించడం జరిగింది, అంత విషాదంలో ఉండి కూడా ఉప్పరి భీమయ్య కుటుంబ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలను హింసిస్తే ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదు

### - టీఎంఆర్ యువసేన సభ్యులు శివ యాదవ్




**టీ మీడియా, డిసెంబరు 6, వనపర్తి బ్యూరో :** అధికారం చేతిలో ఉందని అహంకారంతో ఇష్టానుసారంగా ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా స్వేచ్ఛ లేకుండా ప్రజలను హింసిస్తే ప్రజాక్షేత్రంలో ఎంతటివారికైనా ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని పెద్దమందడి టీఎంఆర్ యువసేన సభ్యులు మనిగిల్ల శివ యాదవ్ అన్నారు. గతంలో తాను వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్టును ఫార్వార్డ్ చేయడం వల్ల తనను చిత్రహింసలకు గురి చేశారని, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిని అస్త్రంగా ఉపయోగించుకుని తన అధికార మధంతో విచ్చలవిడిగా దాడి చేయించి తనను తీవ్రంగా గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల శాపనార్థాలు తగిలి మంత్రి ఘోరంగా ఓటమిపాలయ్యారని ఆయన అన్నారు అహంకారం ఇప్పటికి పనికిరాదని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇరుముడితో శబరిమల బయలుదేరిన అయ్యప్పలు



**టీ మీడియా, డిసెంబర్ 6, పెబ్బేరు:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల బయలు దేరారు. ఉదయం స్వామివారి ఆలయ ప్రాంగణంలో శబరి బయలుదేరి వెళ్ళనున్న స్వాములతో ఆలయ అర్చకులు గోపీ స్వామి ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం స్వాములు బిక్ష స్వీకరించిన అనంతరం ఇరుముడి తలపై ధరించి శబరికి పయనమయ్యారు. పెబ్బేరు పట్టణం నుండి 58మంది అయ్యప్ప భక్తులు శభరియాత్రకు బయలుదేరి వెళ్ళారు. వీరి యాత్ర జయప్రదమొంది ఫలప్రదం కావాలని కోరుతూ దారివెంట అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వామియే శరణమయ్యప్ప అంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరి శబరిమల యాత్ర దిగ్విజయంగా ముగించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరుకుందాం..

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా




**టీ మీడియా, డిసెంబర్ 6, అమరావతి:** ఉచిత ఇసుక కేసులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.గత ప్రభుత్వ హయాంలోని ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేశారు. నవంబర్ 30న విచారణ జరగ్గా%ొ% చంద్రబాబు తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆ వాదనలు విన్న ధర్మాసనం.. తాము తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు చంద్రబాబు విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీని ఆదేశించింది.సీఐడీ తరఫున వాదనలు వినిపించేందుకు అడ్వొకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ సమయం కోరడంతో విచారణను డిసెంబర్ 6కు వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం మరోసారి విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌పై తదుపరి విచారణను డిసెంబర్ 12కు వాయిదా వేసింది.